పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (ఆం

MISSION FOR ELIMINATION OF POVERTY IN MUNICIPAL AREA

Department of Municipal Administration & Urban Development, GoAP

ప్రధాన కార్యాలయము,

పట్టణ పేదరిక నిర్మూలన సంస్థగుంటూరు ,.,

**సర్క్యులర్ నెంబర్ : 477/ మెప్మా/సామాజిక భద్రత/PMJJBY-చంద్రన్న బీమా/2017 తేది: .10.2017**

**విషయం:-** మెప్మా - సామాజిక భద్రతా విభాగం –"PMJJBY-చంద్రన్న బీమా" –నమోదయిన సభ్యులకు పాలసీ బాండులు పంపిణీ మరియు రూ.15/-వసూలు చేయుట – మార్గదర్శకాలు – జారీచేయుట – గురించి.

*****

చంద్రన్న బీమా పథకములో నమోదయిన సభ్యులకు పాలసీ బాండులు పంపిణీ చేయుటకు గాను అవసరమైన ఏర్పాట్లు చేయుటకు మరియు రూ.15/-వసూలు చేయుటకు గాను ఈ క్రింది చర్యలు తీసుకోవలసి ఉంటుంది :-

1. జిల్లాకు సంబంధించిన పాలసీ బాండుల ముద్రణ పూర్తి అయిన అనంతరము, జిల్లా సమాఖ్య నుండి పట్టణ ప్రాంతాలకు చెందిన బాండులను PD, MEPMA వారికి అందచేయాలి.
2. పాలసీ బాండులను పంపిణీ చేయునప్పుడు పాలసీదారుల నుండి బాండు ముట్టినట్లుగా సంతకము తీసుకొనుటకు అక్విటెన్సులను కూడా జిల్లా సమాఖ్య స్థాయిలో ముద్రించి PD, MEPMA వారికి అందించాలి.
3. జిల్లా స్థాయిలో మునిసిపాలిటి వారీగా పాలసీ బాండుల పంపిణీకి షెడ్యూలు తయారు చేసుకోవలసి ఉంటుంది. జిల్లా సమాఖ్య నుండి పాలసీ బాండులు అందిన తర్వాత 2-3 రోజులలో ADMC / TE (SS) మునిసిపాలిటి వారీగా బాండులను వేరు చేయుట మరియు. సంబంధిత CMM/TE లకు పంపిణీ చేయుటకు చర్యలు తీసుకోవాలి.
4. మునిసిపాలిటి స్థాయిలో CMM/ TE ఎంపిక చేసిన ఇద్దరు లేదా ముగ్గురు ఎన్యుమరేటర్స్ కలిసి జిల్లా సమాఖ్య నుంచి వచ్చిన పాలసీ బాండులను మరియు అక్విటెన్సులను వార్డ్ వారీగా వేరుచేసి, సంబంధిత కమ్యునిటీ ఆర్గనైజర్ లకు అందచేయాలి.
5. పాలసీ బాండులను మునిసిపాలిటి లకు అందచేయునప్పుడు ఎన్యుమరేటర్ SPS బ్లాకు వారీగా ఎన్ని పాలసీ బాండులు, ఏ సంఘానికి అందచేసినారో ఆ వివరాలు మునిసిపాలిటి స్థాయిలో రిజిస్టర్ లో నమోదు చేయాలి. ఎన్యుమరేటర్ నుంచి పాలసీ బాండులు ముట్టినట్లుగా రిజిస్టర్ లో సంతకము చేయించాలి. వార్డ్.వారీగా పంపిణీ చేసిన పాలసీ బాండుల వివరాలు వెబ్ లో అప్ లోడ్ చేయాలి.
6. వెబ్ టీం. సభ్యులు తమకు అందచేసిన పాలసీ బాండులను సంబంధిత సభ్యుల ఇంటి వద్దకు వెళ్ళి వారికి వ్యక్తిగతముగా బాండు అందచేయాలి. బాండు అందించినందులకు గాను పాలసీదారుని నుండి అక్విటెన్సుపై సంతకము తీసుకోవాలి మరియు సభ్యుల నుండి రూ.15/-లు చొప్పున వసూలు చేయాలి.

7. రూ.15/-లు చెల్లించినప్పుడు మాత్రమే పాలసీ బాండు అందచేయాలి. రూ.15/-లు చెల్లించని సభ్యుల పాలసీ బాండులు తిరిగి జిల్లా సమాఖ్యకు వాపసు చేయవలసి ఉంటుంది.
8. ఆ మునిసిపాలిటికి నకు సంబంధించిన సభ్యులవి కాకుండా పాలసీ బాండులు వచ్చినట్లయితే, అట్టి బాండులను వెంటనే జిల్లా సమాఖ్య కార్యాలయమునకు అందచేసి వారి నుండి రశీదు తీసుకోవాలి.
9. జిల్లా మెప్మా పి.డి కార్యాలయం నుండి బాండులు అందిన 7 నుండి 10 రోజుల లోపుగా బాండులను సంబంధిత పాలసీదారులకు అందేటట్లు CMM / TE మరియు CO లు తగు జాగ్రత్తలు తీసుకోవాలి.
10. బాండు పంపిణీ చేసినందులకు మరియు రూ.15/-లు వసూలు చేసినందులకు వెట్ టీం.కు ప్రతి బాండుకు రూ.4/-ల చొప్పున ఇవ్వబడుతుంది.
11. పాలసీ బాండు పంపిణీ చేసినప్పుడు సభ్యుల నుండి రూ.15/-లు చొప్పున వసూలు చేసిన మొత్తములో నుంచి రూ.4/-ల చొప్పున మినహాయించి మిగిలిన మొత్తమును మరుసటి రోజు మెప్మా పి.డి గారి బ్యాంకు ఖాతాలో జమ చేసే విధముగా సి.ఓ లకు బాధ్యత అప్పచెప్పాలి.
12. మునిసిపాలిటి స్థాయిలో బీమా మిత్రలు కూడా బాండుల పంపిణీ కార్యక్రమాన్ని పర్యవేక్షించాలి. క్లెయిము విచారణకు మునిసిపాలిటిలకు వెళ్ళినప్పుడు/ క్లెయిము మంజూరు పత్రాలు అందచేయుటకు వార్డ్ లకు వెళ్ళినప్పుడు ఆ వార్డ్ లలో అందరికీ బాండులను పంపిణీ చేసినది, లేనిది సభ్యులను అడిగి తెలుసుకోవాలి. ఎప్పటికప్పుడు సమాచారాన్ని జిల్లా సమాఖ్య కాల్ సెంటర్ కు తెలియ చేయాలి.
13. జిల్లా స్థాయిలో బాండుల పంపిణీ కార్యక్రమము పూర్తి అయిన పిదప 7 రోజుల లోపుగా సభ్యుల నుండి వసూలు చేసిన మొత్తము రూ.11/- చొప్పున MISSION DIRECTOR, MEPMA చంద్రన్న బీమా SB ఎకౌంటు నెం. **135910100049352**, IFSC Code.: **ANDB 000 1359** ఖాతాకు సంబంధిత జిల్లా PD, MEPMA వారి ఖాతా నుండి బదిలీ చేయాలి.
14. బాండులు పంపిణీ చేసిన అక్విటెన్సు మరియు రూ.15/-లు చెల్లించని వారి బాండుల వివరాలను ఎన్యుమరేటర్స్ నుంచి మెప్మా పి.డి కార్యాలయం తిరిగి తెప్పించుకోవాలి.
15. రూ.15/- చెల్లించని సభ్యుల వివరాలు చంద్రన్న బీమా వెట్ పోర్టల్ లో అప్ లోడ్ చేయాలి.

పథక సంచాలకులు, మెప్మా.-వెలుగు మరియు ప్రాజెక్ట్ ఆఫీసర్, యు.సి.డి. అందరిని కోరునది ఏమనగా తేదీ. 17.10.2017 నుంచి 30.10.2017 లోపుగా అన్ని మునిసిపాలిటి లలో చంద్రన్న బీమా పాలసీ బాండుల పంపిణీ పూర్తి చేసేందుకు మరియు సభ్యుల నుండి రూ.15/- చొప్పున వసూలు చేసి సదరు మొత్తం నుండి రూ.11/- చొప్పున MISSION DIRECTOR, MEPMA వారి ఖాతాకు బదిలీ చేసేందుకు తగు చర్యలు తీసుకోగలరు.

17/10/17

మిషన్ డైరెక్టర్, మెప్మా, తరపున

పథక సంచాలకులు, మెప్మా. – వెలుగు అందరికి

ప్రతి సి.ఇ.ఓ., సెర్ప్ వారికి తగు సమాచారము నిమిత్తము మరియు జిల్లా సమాఖ్యాలకు అన్ని మునిసిపాలిటి లలో పాలసీ బాండుల పంపిణీకి తగు ఆదేశాలు జరీ చేసేందులకు

ప్రతి కమీషనర్, కార్మిక శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, విజయవాడ వారికి